

3

## నకిలీ విత్తనాల కట్టడికి పటిష్ట చర్యలు

■ నిర్మల్ జిల్లాలో ఫర్టిలైజర్ దుకాణాల్లో విస్తృతంగా పోలీసుల తనిఖీలు ■ చెక్ పోస్టుల ఏర్పాటు


# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం । 1 జూన్ 2025 । ■ 12 పేజీలు




# వామ్మో.. జూన్..!

7

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ 'ఇంటి బడ్జెట్'పై తల్లిదండ్రుల్లో దడ ■ మధ్యతరగతి జీవులకు స్కూళ్ల భయం ■ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజుల పెంపు ■ చదువుకోసం అప్పుల వేట

■ డొనేషన్లు, టర్మ్‌ఫీజులు, బ్యాగులు, పుస్తకాల భారం ■ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత ■ భారంగా మారిన ఫీజులు ■ నియంత్రణలో కొరవడిన అజమాయిషీ

■ బెంబేలెత్తిపోతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ■ సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫాంలు ■ జిల్లాకు చేరిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు..

మరో వారం, పది రోజుల్లో బడిగంట మోగనుంది. ఇన్నిరోజులు ఆటాపాటల్లో మునిగిన విద్యార్థులు ఇక బడిబాట పట్టనున్నారు. ఈనెల 13న బడులు తెరుచుకోనుండటంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. జూన్ అంటేనే భయపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులను అడ్డగోలుగా పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్రభారం మోపుతున్నాయి. డబ్బే ధ్యేయంగా విద్యా విలువలను తుంగలోకి తొక్కుతూ తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తున్నాయి. జూన్ నెల పేరు వింటేనే హడలిపోతున్నారు. తొలకరి వర్షాలు కురియడం.. ఇదే సమయంలో ఎరువులు, విత్తనాల కొనుగోలుకు పెట్టుబడి.. ఇదే సమయంలో పిల్లలను బడుల్లో చేర్పించడం, ఫీజులు, పుస్తకాలు, డ్రెస్సులు, ఇతర సామగ్రి కొనుగోలు వంటి విషయాల్లో ఆందోళనతో ఉన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు చదువుల ఖర్చుల లెక్కలేసుకుంటున్నారు.



12

### తెలంగాణలో గిరిజన విద్యకు

## సర్కారు పెద్దపీట

■ విద్యతోనే ఆదివాసీల జీవితాలు మారుతాయి

■ విద్యా రంగంలో అనేక సంస్కరణలు

■ ఏజెన్సీ ప్రాంతాల్లోని విద్యార్థులకు గుణాత్మకమైన బోధన

■ విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందు సాగాలి

■ ఒడిశా విద్యా సదస్సులో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..

ఆదివాసీల జీవితాల్లో మార్పు రావాలంటే అది కేవలం నాణ్యమైన విద్యతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఒడిశా రాష్ట్రంలోని కియేంఝర్ పట్టణ కేంద్రంలో గోండు సంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో విద్య, దాని ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న విద్యా సదుపాయాలను వివరించారు. రాష్ట్రంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సబ్బండ వర్గాలకు గుణాత్మక విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యార్థులకు విద్య, భోజన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆశ్రమ పాఠశాలలో చదువుకొనే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు.



8

## సాగు భూముల జోలికి వెళ్లొద్దు

■ అటవీ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు ■ సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందాలి..

■ నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే పీడీ యాక్టు ■ విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందాలి

■ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి ■ ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్షలో మంత్రి దిశానిర్దేశం

సాగులో ఉన్న భూముల జోలికి అటవీశాఖ అధికారులు వెళ్లవద్దని రాష్ట్ర రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహి ళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆదేశించారు. మంచిర్యాల కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ధాన్యం కొనుగోళ్లు, ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, వానాకాలం సాగు సన్నద్ధతపై ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోడు వ్యవసాయం చేస్తూ ఎప్పటి నుంచో సాగులో ఉన్న వారిని అటవీ అధికారులు ఎలా అడ్డుకుంటారన్నారు. అవసరమైతే పంట చేతికి వచ్చిన తర్వాత గ్రామాల్లో సమీక్షలు ఏర్పాటు చేసి, భూములను నిర్ధారించాలన్నారు. ధాన్యం సేకరణ చివరి దశకు చేరుకుందని, తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామన్నారు.

## రూ.50వేల విలువైన నకిలీ పత్తి విత్తనాల పట్టివేత 11

### బావిలోపడిన

11లో

## ఎలుగుబంటి

■ గ్రామస్తుల సహకారంతో మూడు గంటల పాటు శ్రమించి బయటకు తీసిన అటవీ, పోలీసులు సిబ్బంది

■ బతుకు జీవుడా అంటూ పరుగులు పెట్టిన భల్లూకం





### యూరియా కోసం రైతు తిప్పలు

## బారులు తీరిన చెప్పులు

■ నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలో అప్పుడే మొదలైన ఎరువుల కొరత..

■ ఎరువుల కోసం వందలాదిగా తరలివచ్చిన అష్ట గ్రామ రైతులు

### అక్రమార్కులపై

## పోలీసుల ఉక్కుపాదం

■ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న వారి ఆటలు సాగవు

■ మితిమీరుతున్న ఆగడాలు.. పోలీసుల ప్రత్యే నిఘా

■ 10 కేసులు నమోదు, 9 మంది రిమాండ్...

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

జిల్లా వ్యాప్తంగా అమాయక ప్రజలను మోసం చేస్తూ, వారిని బ్లాక్ మెయిలింగ్‌లకు పాల్పడుతూ, వారి వద్ద డబ్బులు వసూలు చేసే భూ మాఫియా పట్ల కఠినంగా వ్యవహరిస్తునట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. నెల రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అందిన ఫిర్యాదులలో 10కి పైగా కేసులు నమోదు కాగా ఇప్పటి వరకు 9 మందిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



## ఉపాధ్యాయుల సేవలు

# సమాజం ఎప్పటికి మరిచిపోదు

### పదవీ విరమణ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు



**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**

ఉపాధ్యాయుడు అందించిన సేవలను ఈ సమాజం ఎన్న టికీ మరిచిపోదని జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు అన్నారు. తన పదవీకాలంలో ఉపాధ్యాయుడు సమాజంలో ఉన్నత విద్యను అందించుట ద్వారా గొప్ప గొప్ప వ్యక్తుల తీర్చిదిద్దుతాడని చెప్పారు. శనివారం జిల్లా విద్యాశాఖ కార్యా లయంలో ఈనెలలో పదవి విరమణ పొందుతున్న 9 మంది ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో అన్నిటి కంటే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని,ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని అన్నారు. ఉపాధ్యాయుడు వయసు రీత్యా పదవీ విరమణ పొందినప్పటికీ తన అనుభవాన్ని, సేవలను విద్యారంగంలో కొనసాగించాలని పేర్కొన్నారు. ఎక్కడైతే పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారో వారు ఆయా పాఠశాలల్లో తమ సేవలను అందించాలని డిఈఓ విన్నవించారు. ఉపాధ్యాయులు తమ వ్యక్తిగత జీవితాన్ని కూడా వదిలి విద్యార్థులకు బోధన చేస్తారన్నారు. ఉపాధ్యా యులు చేస్తున్న కృషికి గుర్తింపు ఎప్పుడు ఉంటుందన్నారు. ఉపాధ్యాయులే ఎందరో భావి పౌరులను ఈ దేశానికి అం దించారన్నారు. ఉపాధ్యాయులు కృత్రిమ మేధా సహాయంతో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు కాలా నుగుణంగామార్పులను గ్రహిస్తూ ముందుకు వెళ్లాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యంతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని డిఇఓ ఆశించారు. జిల్లా టీఎస్పీటిఏ అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారిగా పి. రామారావు పదవి బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి విద్యాశాఖలో నూతన ఒరవడితో ముందుకు వెళ్లడం సంతోషదాయకం అన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధం గా విద్యాశాఖ ముందుకొచ్చి పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులను ప్రతినెల సన్మానం చేయడం గొప్ప విష యం అన్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన వృత్యంతర శిక్షణలో సేవలందించిన డిఆర్పిలను సైతం జిల్లా విద్యాశాఖ అధికారి తానే స్వయంగా ప్రతి శిక్షణ కేంద్రాన్ని సందర్శించి చివరి రోజు సన్మానించి ప్రోత్సహించారన్నారు. కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రాజేష్ నాయక్, డిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,జిల్లా విద్యాశాఖ ఏవో రమణారెడ్డి, ఏసి జిఇ పరమేశ్వర్, సెక్టోరల్ అధికారిణి సలోమీకరణ,జిల్లా విద్యాశాఖ పర్యవేక్షకురాలు శ్రావణి, సహాయకులు మహేష్ జూనియర్ సహాయకురాలు కృష్ణవేణి, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుధ్య పనులు

# వేగవంతం చేయాలి



**జన్నారం, మే 31 (ప్రభాత సమాచారం)**

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేలా కార్యదర్శులు దృష్టి పెట్టాలని జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్ సూ చించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో అధి కారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వ హించారు. భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రా మాల్లో పారిశుధ్య పనులు వేగవంతం చేయాలన్నారు. బావుల్లో క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మురు గునీటి కాలువలను శుభ్రం చేయించాలన్నారు. విద్యు త్తు, తాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. కార్యదర్శులు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జలంధర్, ఈజీఎస్ ఏపీవో రవీందర్, వివిధ గ్రామాల కార్యద ర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో ప్రభుత్వ స్థలాల పరిశీలన



**ముథోల్, మే 31 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో భారత్ మిషన్‌లో భాగంగా ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కోసం ప్రభుత్వం స్థలాన్ని కంటి దవాఖానా సమీపన 260సర్వే నంబర్‌లో శనివారం ఎంపీడీవో శివకుమార్, మండల సర్వేయర్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ నారాయణ రావు పటేల్ పరిశీలించారు. ఈ యూనిట్ కు 20 గుంటల స్థలం అవసరం ఉన్న దని వారు తెలిపారు. దీని కొరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 46 లక్షలు నిధులతో ఏర్పాటు చేయడం జరుగతుందని ఎంపీ డీవో తెలిపారు. స్థల సేకరణ సంబంధించిన వివరాలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు వారు పేర్కొన్నారు.

# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

### ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ టొబాకో నిరోధక దినోత్సవ సందర్భంగా శనివారం ఆదిలాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఉచిత దంత వైద్య పరీక్ష లను నిర్వహించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆది లాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పోలీసు సిబ్బందికి, కు టుంబ సభ్యులకు దంత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ టొబాకో వల్ల జీవితాలు నాశనం అవుతున్నాయని వెల్లడించారు. టొబా కో, వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల, సిగరెట్, గుట్కా, జర్దా వంటి ఉత్పత్తులు వల్ల క్యాన్సర్, గుండెపోటు, శ్వాసకోశలాంటి ప్రాణాంతక వ్యాధులు వస్తాయని వివరించారు. సిబ్బంది స్వీ య నియంత్రణ క్రమశిక్షణను కలిగి ఉంటూ టొబాకో ఉత్ప త్తులకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. 15 మంది



డాక్టర్ల బృందం 200 మంది సిబ్బందికి, కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రతి వా రం రిమ్స్ ఆసుపత్రిలో ఇద్దరు, ముగ్గురు వ్యక్తులకు నోటి క్యా న్సర్ సర్జరీలు జరుగుతాయనే విషయాన్ని ప్రజలు గమనిం చాలన్నారు. యువత టొబాకో ఉత్పత్తుల మోసపూరిత ప్రకట నలో, వివిధ రకాల ఫ్లేవర్లతో ప్రజలను ఆకర్షించే విధంగా ఉత్పత్తులను తయారు చేస్తూ మోసం చేస్తున్నాయన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల

# నిర్మాణానికి భూమి పూజ

**ఇచ్చోడ, మే 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కామగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో లక్ష్మణ్ శనివారం భూమి పూజ నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమంలో ముగ్గులు పోసి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల సొంతింటి కలను ప్రభు త్వం నిజం చేస్తుందన్నారు. అర్హులు ఎవరైనా ఇండ్లు మంజూరు కాకపోతే ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారికి కూడా ప్రభుత్వం తప్పకుండా ఇండ్ల ను మంజూరు చేస్తుందన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధి దారులు నిర్మాణాలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు.

## అనుమతి ఉంటేనే

# నిర్మాణాలు చేపట్టాలి

**ముథోల్, మే 31 (ప్రభాత సమాచారం)**

ముథోల్ నియోజకవర్గంలోని ఆయా మండలాలతో పా టు గ్రామా పంచాయతీలలో గ్రామ పంచాయతీల నుం డి అనుమతి పొందిన ఇండ్లకే తాపీ మేస్త్రీలు నిర్మాణం పనులను చేపట్టాలని ఎంపీడీవో శివకుమార్ సూచిం చారు. కొంత మంది గ్రామ పంచాయతీ ఎటువంటి అనుమతి లేకుండానే ఇండ్లు నిర్మిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తాపీ మేస్త్రీలు సంబంధిత ఇండ్ల నిర్మాణ పనులు చేసేటప్పుడు గ్రామ పంచాయతీ నుం డి అనుమతి తీసుకుంటేనే నిర్మాణాల పనులను చేప ట్టాలని సూచించారు. ముథోల్‌లో గ్రామ పంచాయతీ నుండి అనుమతి తీసుకోకుండా ఓవ్యక్తి ఇంటి నిర్మాణం పనులు చేపట్టడంతో శనివారం సందరు తాపీ మేస్త్రికి పంచాయతీ కార్యదర్శి అన్వర్ నోటీసులు అందజేశారు. ఇండ్లు నిర్మిస్తున్న అనుమతి తీసుకోవాలన్నారు.



# రైతుల ఖాతాలలో 282 కోట్ల రూపాయల జమ

### మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

**మంచిర్యాల, మే 31 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొను గోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 26 వేల 164 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 83 వేల 977 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతా లలో 282 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరు గుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 264 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలి పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యం ను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్విని



యోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్‌లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లు లకు, జిల్లాలోని 21 మిల్లులకు తరలించడం జరుగుతుం దని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావా లని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటు లో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైతులు సకాలంలో కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయిం చి మద్దతు ధర పొందాలని తెలిపారు.



# నకిలీ విత్తనాల కట్టడికి పటిష్ట చర్యలు

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తాం - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**
జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల కట్టడిలో భాగంగా అన్ని ఫర్టి లైజర్ దుకాణాలలో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పిడి చట్టాన్ని ప్రయోగిస్తామని అన్నారు. జిల్లాలో అన్ని పంటలకు సంబంధించి సరిపడినన్ని విత్తనాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులు ఎవరు అనధికార వ్యక్తుల వద్ద విత్తనాలను కొనవద్దని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, పోలీసు, రెవెన్యూ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని మండలాల్లో ఫర్టిలైజర్ దుకాణాలు తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులన్నీ అధికారులంతా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని పారిశుధ్య, తదితర పనులన్నీ పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని, మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను అతి త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా పూర్తి చేస్తామన్నారు.





## నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**ముథోల్, మే 31 (ప్రభాత సమాచారం)**
జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పీ అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని నయాబాది ఏరియాలో శనివారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి, సరియైన పత్రాలులేని 54 ద్విచక్ర, 8 త్రిచక్ర, వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అవినాష్ కుమార్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి కొరకె ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామని అన్నారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఏరియాలో వచ్చే వారికి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే అద్దెకు ఇవ్వాలని సూచించారు. పట్టణాన్ని నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతో పాటు ప్రజలకు రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పనిచేస్తుందన్నారు. నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యమని ప్రజలు వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, తెలియని మెసేజులను లింకులను ఓపెన్ చేయవద్దని, తమ పిల్లల మొబైల్ ఫోన్ వినియోగమును తరచుగా పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు, రవాణా చేస్తున్నట్లు తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ సెర్చ్‌లో టౌన్ సీఐ గోపీనాథ్, ఎస్సైలు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**ఇచ్చోడ, మే 31 (ప్రభాత సమాచారం)**
పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కిష్టన్న, అశోక్‌లు అన్నారు. జిల్లాశాఖఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఎన్రోల్మెంట్ ప్రచారజాత కార్యక్రమంలో భాగంగా, ఇచ్చోడ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్నిరకాల సదుపాయాలు ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఫీజుల భారం నుండి ఊరట పొందాలని వారు సూచించారు. గ్రామాలల్లో పాఠశాలలు దేశానికి పట్టుగొమ్మలని, మన బడిని మనమే కాపాడుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన బోధన జరుగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించేందుకు సామాజిక బాధ్యత కలిగిన సంఘంగా తాము చేస్తున్న కృషికి ప్రజలు, నాయకులు వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు శివన్న, ఎం.శ్యాంసుందర్, సోషల్ మీడియా కన్వీనర్ శంకర్, మండలాల బాధ్యులు అశోక్, జ్ఞానోబా లక్ష్మణ్ రాజేందర్, గణేష్, మహేందర్, విఠల్, శివన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

**ముథోల్, మే 31 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని శ్రీ వెంకటేశ్వర సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ దుకాణంలో శనివారం వ్యవసాయ అధికారి రచన, ఎస్సై బిట్ల పెర్సెస్, ఆర్ఐ నారాయణ పటేల్‌లు తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాక్ నిల్వ, రికార్డులను, లాట్ నంబర్ లేబుల్, ధరల పట్టిక ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని దుకాణాల్లో పూర్తిస్థాయి తనిఖీ నిర్వహిస్తున్నామన్నారు. ఎవరైనా అధిక ధరలకు అమ్మడం కానీ,లూజు విత్తనాలు, నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతు వాటికి సంబంధించిన రశీదు తీసుకోవాలని సూచించారు.

## అహల్యా బాయి జయంతి వేడుకలు

**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో రాణి అహల్యా బాయి హోల్కర్ జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్, మాజీ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్ రెడ్డి, మేడిసెమ్మె రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి శ్రావణ్ రెడ్డి, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు రజినీ వైద్య, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఆడెపు లలిత, దశరథ్ పోశెట్టి, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, సుష్మా రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండాజి శ్రావణ్, విజయ్ గిల్లి, జైలింగన్న, మాజీ కౌన్సిలర్ ఏడిపెల్లి నరేందర్, శంకర్ పతి, సీనియర్ నాయకులు కల్పన, అయ్యన్న గారి రాజేందర్, నారాయణ రెడ్డి, పోతుగంటి సాయి, నలిమెల చరణ్ తదితరులు పాల్గొన్నారు.





## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్

**లక్సెట్టిపేట, మే 31 (ప్రభాత సమాచారం)**
యువత చెడు వ్యసనాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్ అన్నారు. శనివారం వరల్డ్ యాంటీ టొబాకో డే సందర్భంగా కోర్టు ఉద్యోగులతో ప్రమాణం చేయించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పొగాకు జీవితాలను నాశనం చేస్తుందన్నారు. పొగాకు వ్యసనానికి గురైతే అది క్యాన్సర్‌కు దారి తీస్తుందని, తద్వారా ఆర్థికంగా శారీరకంగా నష్టపోతామని ఆయన వివరించారు. అనంతరం మోదేల గ్రామంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రాజీమార్గమే రాజమార్గమని క్షణికావేశంతో చేసిన తప్పులను సరిదిద్దుకొని కోర్టు కేసుల నుండి విముక్తి పొందాలన్నారు. జూన్ 14న ఏర్పాటు చేయనున్న లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ చక్కటి వేదిక అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమిరెడ్డి సత్యన్న, జనరల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్, సత్యం, స్థానిక ఎస్ఐ సురేష్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, అక్కల శ్రీధర్, రవీందర్, పద్మ, రెడ్డి మల్ల ప్రకాశం, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాటు దోచుకొని.. ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు



**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**
మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అభివృద్ధిని మరిచి బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై విమర్శలు చేయడం మానుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు మండిపడ్డారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో విజ్ఞులైన నిర్మల్ నియోజకవర్గ ప్రజలు సరైన తీర్పునిచ్చి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి రిటైర్మెంట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. గత పదేళ్లలో మంత్రిగా పని చేసి ప్రజల సొమ్మును బంధువులు, అనుచరులు దోచుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రిగా మిగిలి పోయాక కమిషన్లు రాకపోవడంతో ఇష్టారీతిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే చొరవతో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యాయని గుర్తు చేశారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాలు, తరుగు పేరుతో దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే నియోజకవర్గంలో 99 శాతం కొనుగోళ్లు పూర్తయ్యాయన్నారు. ప్రభుత్వం నియోజకవర్గానికి నిధులు మంజూరు చేయకపోతే కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎమ్మెల్యే గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీకి వెళ్లిన మాజీ మంత్రి ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్మల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. గత వర్షాకాలంలో పట్టణంలోని జీఎన్ఆర్ కాలనీ నీట మునిగితే సోకేర గ్రామ సమీపంలో స్వర్ణ నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ ఎత్తును తగ్గించాలని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారని గుర్తు చేశారు. అధికారులు ఇటీవల చెక్ డ్యామ్ ఎత్తును తగ్గించారన్నారు. దీనిపై ఎలా న్యాయపోరాటం చేస్తారో చెప్పాలన్నారు. పాక్పట్ల గ్రామ శివారులో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కమిషన్లు తీసుకుని తక్కువ ధరకు ప్రభుత్వ భూములు అప్పగించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు మంగ, సాగర్, అర్జున్, ముత్యం రెడ్డి, చంద్రకాంత్, నారాయణ గౌడ్, జమాల్, పట్టణ అధ్యక్షులు కార్తీక్ పాల్గొన్నారు.





## భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**లక్షెట్టిపేట, మే 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో జూన్ 3 నుంచి 20 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ దిలీప్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌ఆర్ చట్టంను ఉద్దేశించి ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల రెవెన్యూ అధికారులు రెండు టీములుగా ప్రతిరోజు రెండు గ్రామాల చొప్పున ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారన్నారు. మొదటి టీంకు తహసీల్దార్ దిలీప్ కుమార్, రెండవ టీంకు డిప్యూటీ తహసీల్దార్ శ్రావణి టీం లీడర్లుగా వ్యవహరిస్తారని అన్నారు. ఉదయం 10:00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు గ్రామంలో ఈ రెవెన్యూ సదస్సులు ఉంటాయని పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో ఇది వరకు దరఖాస్తు చేసిన భూ భారతిలో, ఆన్‌లైన్‌లో పెండింగ్ ఉన్నవాళ్లు కాకుండా మిగితా వాళ్లు, కొత్త పట్టదారు పాసుబుక్ రానివాళ్లు మాత్రమే దరఖాస్తు చేసుకో వాలని, రైతులు భూభారతి సమస్యలను రాతపూర్వకంగా కమిటీలకు తెలియజేయాలని సూచించారు.

## మునీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వినోద్



**బెల్లంపల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**

సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారులు మునీర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శనివారం మంచిర్యాల పట్టణంలోని గౌతమినగర్‌లోని ఆయన ఇంటికి కుటుంబ సభ్యులను బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పరామర్శించి సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో కన్నెపల్లి మండల సీనియర్ నాయకులు మాధవరపు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరా ఆఫ్ తెలంగాణ గ్రంథం ఆవిష్కరణ

**బేల, మే 31 (ప్రభాత సమాచారం)**

వృక్ష శాస్త్ర సీనియర్ అధ్యాపకులు, ఆదిలాబాద్ జిల్లాలోని బేల కీర్తన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్ రావు రాసిన ఫ్లోరా ఆఫ్ తెలంగాణ గ్రంథాన్ని కాకతీయ అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరుమల దేవి ఆవిష్కరించారు. భవిష్యత్‌లో ఆక్సిజన్ విడుదల చేసే వృక్షాలపై మరో పుస్తకం రాయనున్నట్లు రచయిత వెల్లడించారు. డాక్టర్ తిరుమల దేవి మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్నీ గ్రంథాలు రాసి సమాజం, పర్యావరణ పరిస్థితులపై పుస్తక ప్రియులకు అవగాహన కల్పించాలని కోరారు.



## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం




**లక్షెట్టిపేట, మే 31 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి అన్నారు. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు టిస్ యుటిఎఫ్ ఆధ్వర్యం లో మండలంలోని పలు గ్రామాల్లో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భోదించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా భోదన ఉంటుందన్నారు. గ్రామాల్లో వాడ వాడన తిరుగుతు విద్యా ర్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల వసతిపై అవగాహన కల్పిస్తూ పిల్లలను చే ర్పించే విధంగా అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి రాజవేణు, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్య పాల్గొన్నారు.

**దండేపల్లి మండలంలో..**

**దండేపల్లి :** ప్రభత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజావేణు పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం మండ లం లోని పలు గ్రామాలలో ప్రచార జాత నిర్వ హించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పిం చి ఫీజుల భారం లేని ఉచిత విద్యను పొందాలని వారు సూచించారు. ఈ ప్రచారంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్య, పాల్గొన్నారు.

**హాజీపూర్ మండలంలో...**

**హాజీపూర్ :** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యద ర్శులు గుండారపు చక్రపాణి, గుర్రాల రాజవే ణులు పిలుపుని చ్చారు. శనివారం హాజీపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదలకు ప్రచార జాత కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిరణ, కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్యలు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్ ప్రవర్తన పట్ల ఖాతాదారుల ఆగ్రహం




**బజార్‌హత్నూర్, మే 31 (ప్రభాత సమాచారం)**

బ్యాంకు మేనేజర్ ప్రవర్తన పట్ల ఖాతాదారుల ఆగ్రహం వ్యక్తం చేసిన ఘటన బజార్‌హత్నూర్ మండలంలోని దేగామా గ్రామంలో చోటు చేసుకుంది. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఖాతాదారులతో దురుసుగా మాట్లాడుతున్నాడని, ఇదేమిటని ప్రశ్నిస్తే మీ ఇష్టం ఉన్న చోట చెప్పుకో అని అమర్యాదగా మాట్లాడుతున్నాడని ఆరోపించారు. ఖాతాదారులను బెదిరించడంతో శనివారం గ్రామస్థులు, ఖాతాదారులు బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. రైతులు, ఖాతాదారులతో బ్యాంక్ మేనేజర్ ప్రవర్తన బాగోలేదన్నారు. బ్యాంకు మేనేజర్‌ను వెంటనే వేరే చోటకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఖాతాదారులు, గ్రామస్థులు వెంకన్న, భోజన్న, గణపతి, రమణ, సాయిరాం పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత ప్రచారంలో కళాకారుల పాత్ర గొప్పది

**ఆసిఫాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**

ఆధ్యాత్మికత ప్రచారంలో కళాకారుల పాత్ర గొప్పదని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో వివిధ గ్రామాల భజన కళాకారులు ఆధ్యాత్మికత గీతాలు, భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాకారుల హక్కుల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో ఆధ్యాత్మికత పెంపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి నేత నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ గాధవేని మల్లేష్, కళాకారుల జేఏసీ నాయకుడు మురళీధర్ దేశ్ముఖ పాండే, వెంకటచారి, కొమరయ్య, దత్తాత్రేయ, వెంకన్న, సత్తయ్య, రాజబాబు, బాబు, నాగన్న, ఆలయ కమిటీ సభ్యులు సత్యనారాయణ, భద్రయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధి కల్పనకే బాజ్ మేళా

**మంచిర్యాల, మే 31 (ప్రభాత సమాచారం)**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని బీజేపీ నాయకులు, రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ చైర్మన్ రఘునాథ్ వెరబెల్లి అన్నారు. శనివారం మంచిర్యాలలో నిర్వహించిన జాబ్ మేళాలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ ఫార్మా, ఐటీసీ, న్యూల్యాండ్ సంస్థల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించిన మేళాకు 200 మందికిపైగా డిగ్రీ, ఇంటర్మీడియట్ చదువుకున్న యువతీ యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణ మూర్తి, జోగుల శ్రీదేవి, అమిరిశెట్టి రాజ్ కుమార్, బోయిని హరి కృష్ణ, బింగి సత్యనారాయణ, మెరెడికొండ శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దుక్కులతో నాణ్యమైన పంట దిగుబడి సాధ్యం



**మందమర్రి, మే 31 (ప్రభాత సమాచారం)**

రైతులు తమ పంట పొలాల్లో వేసవి దుక్కులు చేయడం ద్వారా నేల గుల్ల బారి నాణ్యమైన పంట దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి అన్నారు. మండలంలోని పొన్నారం గ్రామంలో వేసవి దుక్కులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వేసవి దుక్కుల వలన భూమి గుల్లబారి పంట వేర్లు ఎక్కువగా విస్తరించి బలమైన పంట ఏర్పడుతుందని తద్వారా నాణ్యమైన పంట దిగుబడి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. వేసవి దుక్కులతో తొలకరి వర్షాలకు ఎక్కువ నీటిని పట్టి ఉంచుకొని ఎక్కువ రోజులు తేమను పంటకు అందిస్తుందన్నారు. అదేవిధంగా వేసవి దుక్కులు లోతుగా చేసుకోవడం ద్వారా భూమి లోపలి పొరల్లో ఉన్న వివిధ శత్రు పురుగుల ప్యూప దశలు నశించి కీటక సంహరణ జరుగుతుందన్నారు. వివిధ శిలీంద్ర బీజాల నివారణ జరిగి తదుపరి పంటకు భూమి ద్వారా ఆశించు చీడపీడల నివారణ జరుగుతుందన్నారు. అంతే కాకుండా వివిధ రకాలైన కలుపు మొక్కల విత్తనాలు ఎండవేడికి నశించి కలుపు నివారణ జరుగుతుందని వేసవి దుక్కుల ప్రయోజనాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సయిండ్ల కనక రాజు, పంచాయతీ కార్యదర్శి హరీష్,కాంగ్రెస్ నాయకులు పెంచాల రాజలింగు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నేత రాజం మృతి

**బెల్లంపల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జంజీరాల రాజం అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఈ విషయం తెలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ దివంగత రాజం ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా రాజం పార్థివదేహానికి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే వెంట బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, మల్లారం చినరాజం, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ నాథరి స్వామి, మునిమంద రమేష్, ముచ్చర్ల మల్లయ్య, దేవ రమేష్ ఉన్నారు.





# 'కగార్'తో విప్లవోద్యమాన్ని నిర్మూలించలేరు

**- సికాస మాజీ ప్రతినిధి ఎండి హుస్సేన్ - కటకం సుదర్శన్ రెండో వర్ధంతి సభ - సుదర్శన్‌కు నివాళులు**

**బెల్లంపల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**

ఆపరేషన్ కగార్‌తో కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో రక్తపాతం సృష్టిస్తున్నారని సికాస మాజీ ప్రతినిధి మహమ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణంలోని కన్నాలబస్తీలో దివంగత మావోయిస్టు అగ్రనేత కటకం సుదర్శన్ (ఆనంద్) రెండో వర్ధంతి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా ప్రభుత్వం పెట్టుబడిదారుల ప్రయోజన కోసం దండకారణ్యంలో రక్తసిక్తం సృష్టిస్తుందన్నారు. సహజ సంపద, వనరులను పెట్టుబడిదారులకు దోచి పెట్టేందుకు అడ్డుగా ఉన్నారని గిరిజనులను, మావోయిస్టులపై దమనకాండను సాగిస్తున్నారన్నారు. మావోయిస్టు పోలిట్ బ్యూరో సభ్యుడు కటకం సుదర్శన్ దండకారణ్యంలో జనతన సర్కార్ నిర్మాణంలో కీలక భూమిక వహించారన్నారు. పేద ప్రజలు, గిరిజనులు పీడిత ప్రజలు కలలుగన్న ప్రత్యామ్నాయ ప్రజారాజ్యాధికారానికి బీజం వేశారన్నారు. జనతన సర్కారును కూల్చివేసి దండకారణ్యంలో వనరులను దోచుకునేందుకే కగార్ యుద్ధాన్ని బిజెపి ప్రభుత్వం చేపట్టిందన్నారు. మావోయిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజును హత్య చేసినంత మాత్రాన విప్లవోద్యమం ఆగిపోదన్నారు. బంధుమిత్రుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శాంతక్క, పౌర హక్కుల సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మాదన కుమార స్వామి, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్, డిటిఎఫ్ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు మల్లన్న, విరసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజన్న, పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్, వర్ధంతి సభ నిర్వహకుడు, కటకం సుదర్శన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్లవకళాకారుడు ఆడెపు సమ్మయ్య బృందం ఆలపించారు.

**మావోయిస్టు నేత సుదర్శన్‌కు ఎమ్మెల్యే వినోద్ నివాళి..**

మావోయిస్టు అగ్రనేత దివంగత కటకం సుదర్శన్‌కు ఎమ్మెల్యే గడ్డం వినోద్ నివాళులు అర్పించారు. సుదర్శన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ స్వామి, రమేష్, మల్లయ్య, కాంగ్రెస్ సోషల్



మీడియా ఇంచార్జీ ఆనంద్, రాయలింగు, ఆకాష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

**కటకం సుదర్శన్‌కు బీఆర్ఎస్ నేత ప్రవీణ్ నివాళి..**

మావోయిస్టు అగ్రనేత దివంగత కటకం సుదర్శన్‌కు బీఆర్ఎస్ నేత, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు రేణికుంట్ల ప్రవీణ్ నివాళులర్పించారు. ప్రజా కళామండలి జిల్లా కన్వీనర్ ఆడెపు సమ్మయ్య, కటకం సుదర్శన్ సోదరుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## రాణి అహల్యబాయి హోల్కర్‌ను
# ఆదర్శంగా తీసుకోవాలి

**ఇంద్రవెల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**

రాణి అహల్యబాయి హోల్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మాజీ మండలాధ్యక్షులు ఆరెల్లి రాజలింగు అన్నారు. మండలంలోని పార్టీ కార్యాలయంలో శనివారం రాణి అహల్యబాయి హోల్కర్ 300వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహమ్మద్ గజిని, గోరి, ఔరంగాజేబు, టిప్పుసుల్తాన్ లాంటి వారి జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్పించారని ఆరోపించారు. అహల్యబాయి హోల్కర్ జీవిత చరిత్ర ను మరిచి చరిత్ర హీనులుగా మిగిలిపోయారని మండి పడ్డారు. హోల్కర్ మహిళల హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. హిందువును జాగృతం చేసిన ఉక్కు మహిళగా అభివర్ణించారు. ఆమె జీవిత చరిత్రను గ్రామ గ్రామాన తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ దీపక్ సింగ్ షెకావత్, మండల ప్రధాన కార్యదర్శి కనక హనుమంతు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దిలీప్ మోరే, మాజీ ఎంపీటీసీ కోవా రాజేశ్వర్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు రాథోడ్ రాధిక, బీజేవైఎం మండల అధ్యక్షుడు సాయి నందన్, మండల నాయకులు అనిల్, జైరాం, దినేష్ కుమార్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**బోథ్, మే 31 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఆర్థిక పరమైనటువంటి పనులను ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ, మోటార్ రిపేర్, వీధి దీపాల ఏర్పాటు, గడ్డి మందు కొనటం లాంటి పనులను జూన్ 1 తేదీ నుండి చేయబోమని పంచాయతీ కార్యదర్శులు స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో రమేష్ కు వినతిపత్రం ఇచ్చారు. గత 18 నెలలుగా గ్రామపంచాయతీల మెయింటెనెన్స్ కొరకు ఏలాంటి నిధులు విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆగస్టు 2024 నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న చెక్కులు క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరాల తరబడి నిధులు



రాకపోతే మెయింటెనెన్స్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామ పంచాయతీల నిర్వహణ నిధులను విడుదల చేయాలని కోరారు.

# పోడు రైతులకు సాగు పట్టాలివ్వాలి



**బెల్లంపల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**

ఎన్నో సాగు చేసుకుంటున్న పోగు రైతులకు పట్టాలివ్వాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకే ఎంఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి లాల్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని ఐఎఫ్‌టీయు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోడు రైతులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని షరతులులేని బ్యాంక్ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. పోడు రైతుల కోసం ఆందోళనలు చేపట్టిన సమయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాల పంపిణీకి అంగీకరించిందన్నారు నామమాత్రపు బోర్డు కమిటీలను ఏర్పాటు చేసి తూతూమంత్రంగా సర్వే చేపట్టారని, కొద్ది మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి అన్యాయం చేశారన్నారు. వేల మంది అర్హులైన పోడు రైతులు ఉన్నారని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అటవీశాఖ అధికారులు పోడు రైతులపై అక్రమ కేసులు నమోదు చేయడం సరైందికాదన్నారు. పోడు రైతుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో తిరుపతి, రమేష్, చంద్రన్న, తుకారాం, శంకర్, గోపాల్‌లు పాల్గొన్నారు.

## కష్టాలు ఎదురైనప్పుడు
# ధైర్యంగా ఎదుర్కోవాలి

**ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావు**

**ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ అశోక్**



**ఆదిలాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**

జీవితం జీవించడానికే ఉందని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడే ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం యాపల్‌గూడలోని రెండవ బెటాలియన్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడవుతాడని అన్నారు. ఆత్మహత్యలతో సమస్యలు పరిష్కారం కావని, సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలన్నారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం దారి తెరుచుకుంటుందన్నారు. ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని అన్నారు. రెండవ బెటాలియన్ కమాండెంట్ నీతికపంత్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ ఇరవై సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఇటీవల పోలీస్ శాఖలో ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో రాష్ట్ర డీజీపీ డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు ఆత్మహత్యల నివారణ సదస్సులు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త స్వామి, డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, నిర్మల్ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎండి వహీద్, సభ్యుడు కుర్ర నరేష్ ఆరి, ఆర్ఎస్సై, హెడ్ కానిస్టేబుల్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ కమాండెంట్ జయప్రకాష్ నారాయణ ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

# బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం



- **జిల్లాలో ఇటీవల పెరిగిన బ్లాక్ మెయిలర్స్**
- **మితిమీరుతున్న ఆగడాలు.. పోలీసుల ప్రత్యే నిఘా**
- **10 కేసులు నమోదు, 9 మంది రిమాండ్...**
- **ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడి**

**ఆదిలాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**

జిల్లా వ్యాప్తంగా అమాయక ప్రజలను మోసం చేస్తూ, వారిని బ్లాక్ మెయిలింగ్ లకు పాల్పడుతూ, వారి వద్ద డబ్బులు వసూలు చేసే భూ బకాసురుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గత నెల రోజులలో జిల్లా వ్యాప్తంగా అందిన ఫిర్యాదులలో 10కి పైగా కేసులు నమోదు కాగా ఇప్పటి వరకు 9 మందిని రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా అమాయక ప్రజలను కొంతమంది డాక్యుమెంట్ రైటర్ల హస్తంతో మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలను మోసం చేస్తూ ఎక్కువ కాలం ముసుగులో బతకలేరని ఫిర్యాదులు వచ్చిన వెంటనే వారిపట్ల కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బాధితుల ఫిర్యాదుల మేరకు అక్రమార్కుల ఆటలు కట్టడి చేయడం జరుగుతుందన్నారు. అక్రమ రిజిస్ట్రేషన్లు, డబుల్ రిజిస్ట్రేషన్లు, చట్టాలలో ఉన్న లోసుగులను వాడుకొని కేసులను నమోదు చేయడం వారిని బ్లాక్ మెయిల్ చేయడం, చట్టాలను దుర్వినియోగం చేసుకోవడం, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేయడం, ఫేక్ డిపెండెంట్ సర్టిఫికెట్లను సృష్టించి ఆస్తులను కబ్జా చేయడం, నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేయడం ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు.

# పొగాకు వాడకం మాకోవాలి

**ఆదిలాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రాజ్యలక్ష్మి**

**ఆదిలాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**
పొగాకు వాడకం మానేసి ఆరోగ్యవంతమైన జీవితాన్ని అవలంబించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ రాజ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ పొగాకు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పొగాకు ఉత్పత్తుల వాడకం వలన అనారోగ్య సమస్యలతో పాటు ఆర్థికంగా నష్టం జరుగుతుందన్నారు. కుటుంబ శ్రేయస్సు కోసం చెడు అలవాట్లను మానాలని సూచించారు. వైద్య సహాయం కోసం ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ



అధికారి నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ... ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఓరల్ హెల్త్ మరియు క్యాన్సర్ గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం జిల్లా పొగాకు నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీధర్ మెట్పల్లివార్ మాట్లాడుతూ.. ప్రతి రోజు ప్రపంచవ్యాప్తంగా 14 వేలకు పైగా, భారత దేశంలో ప్రతిరోజు 3600 పొగాకు సంబంధిత వ్యాధుల ద్వారా మరణాలు సంభవిస్తున్నాయి, అందుకని పొగాకు వాడకాన్ని నియంత్రించడానికి భారత ప్రభుత్వం 2004లో చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత, డాక్టర్ వినోద్, డాక్టర్ ఇఫ్తెత్, డాక్టర్ శ్రీనివాస్,దంత వైద్యులు షామిఉద్దిన్, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ బివిఎస్ రాజు, జిల్లా టొబాకో కంట్రోల్ సెల్ కౌన్సిలర్ శ్రీకాంత్, చిరంజీవి, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఆరోగ్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, మే 31 (ప్రభాత సమాచారం)**
2025-26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద 1, 5 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1వ తరగతికి (నాన్ రెసిడెన్షియల్-91 సీట్లు), 5వ తరగతికి (రెసిడెన్షియల్-92) సీట్లు కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 3వ తేదీ నుండి 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపుగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో లభిస్తాయని తెలిపారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జనన ధృవీకరణ పత్రం (1వ తరగతి అభ్యర్థులు జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలి), మీ-సేవ ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, పాఠశాల నుండి గత సంవత్సరం మార్కుల జాబితా నకలు ప్రతులు (5వ తరగతి అభ్యర్థులకు), అన్ని నకలు ప్రతులపై గెజిటెడ్అధికారిచే ధృవీకరణ సంతకం చేయించాలన్నారు. అభ్యర్థులు గడువులోగా దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులము అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందించాలని, ఆసక్తి, అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మునీర్‌కు గని కార్మికుల ఘన నివాళులు

**మందమర్రి, మే 31 (ప్రభాత సమాచారం)**
సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మునీర్‌కు సింగరేణి ఏరియాలోని కేకే-5 గనిపై శనివారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం పలువురు కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ... సింగరేణిలో బొగ్గుగని కార్మికునిగా వారి కష్టాలు కన్నీళ్లు సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం నిరంకుశ విధానాలపై పోరాటాలు చేసిన గొప్ప కార్మిక నాయకుడు మునీర్ అని కొనియాడారు. సింగరేణిలో కార్మిక సంఘాల లోపాలను సైతం ఎండగట్టి, వారు కార్మికులకు ఎలా పని చేయాలో సూచించిన మార్గదర్శకుడని కొనియాడారు. 1980 ఎమర్జెన్సీ



కాలంలో మందమర్రిలో దొరల భూస్వాముల దౌర్జన్యాల వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలు చేసిన ఉద్యమ నాయకుడు అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు అనేక వ్యాసాలు ప్రజలను చైతన్యం చేశారన్నారు. కార్యక్రమంలో చందర్, ఆయా యూనియన్ల నాయకులు సుదర్శన్, రాజశేఖర్, శ్రీనివాస్, సంపత్, నరేందర్, సదయ్య, ప్రసాద్, రామకృష్ణలు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

**భీంపూర్, మే 31 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామని ఎంపీడీవో గోపాల కృష్ణ రెడ్డి అన్నారు. శనివారం భీంపూర్ మండలం పిప్పల్ కోటి లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. బిల్లులను విడతల వారీగా ప్రభుత్వం విడుదల చేస్తుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, రమేష్, ఆఫ్రోజ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి



**లక్షెట్టిపేట, మే 31 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం పనులతో పాటు ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న భవనాల పనులను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నా హ్యతతో పనులు చేపట్టాలని భవనాలు ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. నియోజకవర్గ ప్రజ లకు నాణ్యమైన విద్య వైద్యం అందిచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని సంవత్సరం లోపు కళాశాల నిర్మాణం పనులు పూర్తి చేశామని ఈఏడాది ప్రారంభం నుంచి తిరిగి భవనం ప్రారంభించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, పార్టీ ప్రెసిడెంట్ ఆరీఫ్, ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలప రవాణా చేస్తే చర్యలు



**జైనూర్, మే 31 (ప్రభాత సమాచారం)**
అక్రమ కలప రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని కెరమెరి ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ హెచ్చరించారు. శనివారం రేంజ్ పరిధిలోని జైనూర్ మండలం జంగాం వద్ద ఏర్పాటుచేసిన ఫారెస్ట్ చెక్ పోస్టును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అక్రమ కలప, అటవీ ఉత్పత్తుల రవాణా, వన్యప్రాణుల వేట వంటి వాటి గురించి సిబ్బందిని ఆరా తీశారు.

# ఆదివాసీల హక్కులను కాపాడాలి

**బీజేపీ నేత అరిగెల నాగేశ్వరరావు**



**ఆసిఫాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల హక్కులను ప్రభుత్వాలు కాపాడాలని బిజెపి నేత అరిగెల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఆదిమా గిరిజన భూ రక్షణ పోరాట కమిటీ, రాజ్ గౌండ్ సేవాసమితి, గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ ఆధ్వర్యంలో ఆదిమ గిరిజనులపై అటవిశాఖ అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అరిగెల నాగేశ్వరరావు మాట్లాడుతూ... అటవీనీ నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులను వేధింపులకు గురిచేయడం ఫారెస్ట్ అధికారులు మానుకోవాలన్నారు.అడవుల రక్షణలో గిరిజనులు భాగస్వాములై ఉన్నారన్న విషయాన్ని మర్చిపోవద్దని గుర్తు చేశారు.కేవలం వారి జీవనం కోసం మాత్రమే కోడు భూములను నమ్ముకొని బతుకు పోరాటం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు రెవెన్యూ పట్టాలు, అసైన్మెంట్ పట్టాలు ఇచ్చినప్పటికీ అధికారులు సాగు చేయకుండా అడ్డుకోవడం దారుణం అన్నారు. ఆదివాసి గ్రామాల కు రహదారి నిర్మాణం చేపట్టేందుకు అడ్డంకిగా ఉన్న అటవీ అనుమతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటవీ హక్కు పత్రాలు కలిగిన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు విద్యుత్ సదుపాయం కల్పించి గిరి వికాసం పథకం ద్వారా బోర్లు, బావులు వేయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసీల భూముల చుట్టూ అటవీ అధికారులు చెట్లు నాటడం కోసం వేస్తున్న ట్రెంచులను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆదివాసీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గిరిజన నాయకులు అర్జున్ మాస్టర్, జ్ఞానేశ్వర్, కిషన్ రావు, బిజెపి నాయకులు శ్రీకాంత్, నవీన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ విడిగా అందజేయాలి

**మందమర్రి, మే 31 (ప్రభాత సమాచారం)**



సీఎంపీఎఫ్ ద్వారా పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాం సుందర్ తెలిపారు. సకాలంలో జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ అందజేయని రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ జనవరి నెల నుండి నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. సీఎంపీఎఫ్ వారు పెన్షన్ పంపిణీ బాధ్యత దన్ బాద్ ఎస్బీఐ వారికి అప్పగించడం జరిగిందని, 2023 సంవత్సరం నుండి దేశ వ్యాప్తంగా సీఎంపీఎఫ్ పెన్షన్ పంపిణీ ఎస్బీఐ చేపట్టిందన్నారు. ఇటీవల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ అందజేకపోవడం, సరైన సమాచారం లేకుండా ఇవ్వడం మూలంగా చాలా మంది పెన్షన్ పొందలేక పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితుల్లో ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నవంబర్ నెలలో తమకు సంబంధించిన జీవన్ ప్రమాణ్ సర్టిఫికెట్ ను మీ సేవా కేంద్రాల్లో ఆన్లైన్ చేసి, సంబంధిత ఎస్బీఐ బ్యాంకు వారికి లేదా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని సూచించారు.

## దుబాయికి గుస్సాడీ కళాకారులు

**ఇచ్చోడ, మే 31 (ప్రభాత సమాచారం)**
దుబాయ్‌లో తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ నిర్వహించనున్న కార్యక్రమంలో గుస్సాడీ ప్రదర్శన ఇవ్వడానికి జిల్లా నుంచి కళాకారులు వెళ్లారు. తెలంగాణ భాషా సంస్కృతి, తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించనున్న కార్యక్రమంలో గుస్సాడీ ప్రదర్శనకు తమకు అవకాశం లభించినట్లు ఆదివాసీ సకలకళా సంఘం డైరెక్టర్ కాల్లె శ్రీధర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా నుంచి దుబాయికి వెళ్లినవారిలో కాల్లె శ్రీధర్, ఉస్తాద్ బిస్మిల్లాఖాన్, ఒగ్గురవి, పేరిన రాజ్‌కుమార్, అంది భాస్కర్, కాల్లె ఆనంద్ ఉన్నారు.

## పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

**కౌటాల, మే 31 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం పంపిణీ చేసిన పాఠ్యపుస్తకాలను సంబంధిత పాఠశాలలకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హనుమంతు మాట్లాడుతూ మండలంలో కేజీబీవీ పాఠశాలలకు ప్రభుత్వం నుంచి ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిందన్నారు.

- 'ఇంటి బడ్జెట్‌'పై తల్లిదండ్రుల్లో దడ..
- మధ్యతరగతి జీవులకు స్కూళ్ల భయం
- తల్లిదండ్రుల్లో మొదలైన ఆందోళన
- చదువుకోసం అప్పుల వేట
- కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజుల పెంపు
- డొనేషన్లు, ఫీజులు, బ్యాగులు, పుస్తకాల భారం
- ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత
- భారంగా మారిన స్కూల్ ఫీజుల భారం
- ఫీజుల నియంత్రణలో కొరవడిన అజమాయిషీ
- బెంబేలెత్తిపోతున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాంలు
- జిల్లాకు చేరిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్‌లు..




# వామ్మో.. జూన్..!

**మరో వారం, పది రోజుల్లో బడిగంట మోగనుంది. ఇన్నిరోజులు ఆటాపాటల్లో మునిగిన విద్యార్థులు ఇక బడిబాట పట్టనున్నారు. ఈనెల 13న బడులు తెరుచుకోనుండటంతో తల్లిదండ్రుల్లో టెన్షన్ మొదలైంది. జూన్ అంటేనే భయపడుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులను అడ్డగోలుగా పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రులపై తీవ్రభారం మోపుతున్నాయి. డబ్బే ధ్యేయంగా విద్యా విలువలను తుంగలోకి తొక్కుతూ తల్లిదండ్రులను పీల్చిపిప్పి చేస్తున్నాయి. జూన్ నెల పేరు వింటేనే హడలిపోతున్నారు. ఇప్పుడిప్పుడే తొలకరి వర్షాలు కురియడం... ఇదే సమయంలో ఎరువులు, విత్తనాల కొనుగోలుకు పెట్టుబడి.. ఇదే సమయంలో పిల్లలను బడుల్లో చేర్పించడం, పిల్లల ఫీజులు, పుస్తకాలు, డ్రెస్సులు, ఇతర సామగ్రి కొనుగోలు వంటి విషయాల్లో ఆందోళనతో ఉన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు చదువుల ఖర్చుల లెక్కలేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలు, కార్పొరేట్ స్కూళ్లలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ఫీజులను చూసి జడుసుకుంటున్నారు.**

(ప్రభాత సమాచారం, ప్రత్యే ప్రతినిధి

పిల్లల చదువులకు తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యం ఇస్తారు. బాగా చదువుకోవాలి, మంచి ఉద్యోగంతో ఉన్నత స్థితికి చేరాలని ఆర్థికంగా ఎంత భారమైనా భరిస్తారు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు అప్పులు చేయడానికి కూడా వెనకాడరు. అందుకే జూన్ మాసం వచ్చిందంటే వారిలో టెన్షన్ మొదలవుతుంది. ఒకటో తారీఖు అంటే ప్రతినెలా సామాన్య కుటుంబాలకు ఇబ్బందిగానే ఉంటున్నా జూన్ మాసంలో మాత్రం ఇంకాస్తా భయాన్ని కలిగిస్తుంది. ఇంటి బడ్జెట్‌కు తల్లిదండ్రుల కసరత్తు మొదలైంది. జూన్ మాసం వస్తుందంటేనే తల్లిదండ్రులు హడలిపోతారు. ప్రతి కుటుంబంపై జూన్ మాసంలో రూ 50 వేల నుంచి రూ లక్ష వరకు బడి ఖర్చులు ఉంటాయి. మరో వారం, పది రోజులు మాత్రమే పాఠశాలలకు సెలవులు మిగిలి ఉన్నాయి. పాఠశాలలు తెరుచుకోవడానికి ముందే విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ సహ కొనుగోలు చేయడంతో పాటు ఫీజుల మోతను ఎదుర్కోవడానికి తల్లిదండ్రుల్లో దడ మొదలైంది. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల మోత మధ్య తరగతి కుటుంబాల బడ్జెట్‌ను తలకిందులు చేస్తుంది. కళాశాలలు, పాఠశాలల్లో ఫీజులు కూడా భారీగా పెంచారు. ప్రభుత్వం ఈసారి సకాలంలోనే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందించడానికి చర్యలు చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో స్వశక్తి సంఘాల మహిళల ద్వారా యూనిఫాంలను వేగంగా కుట్టిస్తున్నారు. యూనిఫాంలకు సంబంధించిన ఇప్పటికే ఆయా జిల్లాల కలెక్టర్లు పరిశీలించారు. ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం కొన్ని దుకాణాల్లో పుస్తకాల అమ్మకాలు మొదలు పెట్టారు. ఈసారి పుస్తకాల ధరలు కూడా పెరిగాయి. సామాన్యుడు కొనలేని పరిస్థితి మాత్రం ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు అందించినా కానీ వీటికి సంబంధించిన క్వశ్చన్ బ్యాంక్‌లు, ఇతర సామగ్రి కొనుగోలుకు మధ్య తరగతి కుటుంబాలు డబ్బులు సమకూర్చుకోవడానికి హడలిపోతున్నారు. స్కూల్ ఫీజులు మాట వింటేనే భయపడిపోతున్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకుని ఇంజనీరింగ్‌కు వెళ్లే పిల్లలు ఉంటే బంగారం లాంటి వస్తువులు తాకట్టు పెట్టుకోవడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు అడ్మిషన్లు, పుస్తకాలు అయిపోతాయంటూ ప్రైవేటు పాఠశాలలు చేస్తున్న ప్రచారం కూడా అంతాఇంతా కాదు. వేసవి పోయి వాతావరణం చల్లబడుతుందనే సంతోషం కంటే జూన్ మాసం నుంచి ఎలా గట్టెక్కాలో తెలియని పరిస్థితి పేద కుటుంబాల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో చాలా మంది వ్యవసాయం మీదే ఆధారపడిన కుటుంబాలు తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ఆరాట పడుతున్నారు. ఇందుకోసం ప్రైవేటు విద్యపై మొగ్గు చూపుతుండడంతో మోయలేని భారంగానే మారింది. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ లేకపోవడంతో వివిధ రకాల ఫీజుల పేరుతో వసూలు చేస్తూ మానసిక క్షోభకు కూడా గురిచేస్తున్నారు. అయినప్పటికీ పిల్లల తల్లిదండ్రులు పడుతున్న ఆరాటం, ఖర్చుల ఇబ్బందులు చెప్పలేనిది కాదు. ఏ పాఠశాలలో, ఏ కళాశాలలో చేర్పించాలి, ఏ విద్యా సంస్థలకు ఎక్కువ ర్యాంక్‌లు వచ్చాయి, ఎంత ఖర్చు అవుతుంది.. అనే విషయాలపై ఆరా తీస్తున్నారు. ఖర్చు భారంగా మారిన పిల్లల భవిష్యత్ కోసం వెచ్చించక తప్పదని భావించిన తల్లిదండ్రులు ఖర్చులకు వెనుకాడడం లేదు. సామాన్య, మధ్య తరగతి వారు ప్రైవేటు ఉద్యోగులు ఇందు కోసం కొన్ని నెలల నుంచే తమ ఖర్చులను తగ్గించుకోవడం ఇతర పనుల కోసం డబ్బులను వెచ్చించకుండా వాయిదా వేసుకుంటున్నారు.

ప్రైవేటు పాఠశాలలు తెరుచుకోవడంతోనే ఫీజులు చెల్లించడం ఒక భారం అయితే.. ఇతర ఖర్చులు ఇబ్బందులకు గురిచేస్తాయి. పిల్లలను పాఠశాలలకు పంపించడానికి యూనిఫాం ఇతర సామగ్రి కొనుగోలు కష్టంగా మారుతోంది. పుస్తకాలు, డ్రెస్‌లు, షూలు, సాధారణ దుస్తుల ఖర్చు, బస్సు ఫీజులు ఇలా అనేక విషయాలను లెక్కలు తల్లిదండ్రులు లెక్కలు వేసుకుంటున్నారు. కొన్ని పాఠశాలల్లో బయట నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు కొనుగోలు ఒప్పుకోరు. పాఠ్య పుస్తకాలు, బ్యాడ్జీలు, పాఠశాలల్లోనే కొనుగోలు చేయడంతో కనీసం ఉద్దెర పొందే పరిస్థితి ఉండదు. యజమాన్యాలు నిర్ణయించిన రేటుకు తీసుకోవడం కూడా పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రతి ఇంటికి అదనంగా రూ 50 వేల ఖర్చు...**

జూన్ మాసంలో విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందటేనే ప్రతి ఇంటిలో ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్‌కు టర్మ్‌ఫీజులు, రవాణా, ఇతర ఖర్చులు కలిపితే రూ.15 వేల నుంచి రూ.50 వేల వరకు అవుతుంది. కార్పొరేట్ స్థాయికి వెళ్తే రూ.లక్ష వరకు ఖర్చు అవుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కార్పొరేట్ పాఠశాలలు కూడా రావడంతో పిల్లల చదువుల కోసం మధ్య తరగతి కుటుంబాలు కూడా మొగ్గు చూపుతున్నారు. ఇంజనీరింగ్ చదువాలంటే కూడా కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ మినహాయించిన కళాశాలల ఫీజులు లక్షల్లోనే ఉన్నాయి. మరోవైపు హాస్టల్ ఫీజులు అదనపు భారం ఉంటాయి. ప్రైవేటు పాఠశాలల్లో స్కూల్ ఫీజులు వేలల్లో ఉన్నాయి. దీనికి తోడు ఈవెంట్స్ పేరుతో అదనపు వసూళ్లు కూడా ఉన్నాయి. పుస్తకాలతో పాటు బ్యాగ్‌లు టిఫిన్ బాక్సుల రేట్లు కూడా మండిపోతున్నాయి. ఇక ప్రైవేటు పాఠశాలలో చదివే విద్యార్థులకు బస్సు, యూనిఫాం, బెల్ట్, బ్యాడ్జి, టై, ఐడీ కార్డు, డైరీ, పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ఫీజులు.. ఇలా అన్నింటికి వేలల్లోనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠ శాలల్లో కూడా కేవలం పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు ఇస్తుండగా, మిగతా నోటు బుక్కులు, ఇతర వాటికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇదే సమయంలో ఎరువులు, విత్తనాల కొనుగోలుకు పెట్టుబడి.. ఇదే సమయంలో పిల్లలను బడుల్లో చేర్పించడం, పిల్లల ఫీజులు, పుస్తకాలు, డ్రెస్సులు, ఇతర సామగ్రి కొనుగోలు విషయాల్లో ఆందోళనతో ఉన్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులు ఖర్చుల లెక్కలేసుకుంటున్నారు. స్కూళ్లలో అడ్డూ అదుపు లేకుండా పెరిగిన ఫీజులనుచూసి జడుసుకుంటున్నారు.

# శ్రీరాంపూర్‌లో వందశాతం ఉత్పత్తి

**ప్రగతి మైదానంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు - జీఎం ఎం.శ్రీనివాస్**

**శ్రీరాంపూర్, మే 31 (ప్రభాత సమాచారం)**

మే నెలలో శ్రీరాంపూర్ ఏరియా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో వందశాతం సాధించిందని శ్రీరాంపూర్ జీఎం ఎం.శ్రీనివాస్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో బొగ్గు ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. మే నెలలో శ్రీరాంపూర్ ఏరియా గనుల్లో 5.53 లక్షల టన్నులు ఉండగా ఈ మొత్తాన్ని సాధించినట్లు తెలిపారు. ఏప్రిల్, మే నెలలకు కలిపి 11.6 లక్షల టన్నుల లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. ఆర్కే 7, ఆర్కే న్యూటెక్, ఎస్సార్పీ ఓసీపీలు వందశాతం ఉత్పత్తిని నమోదు చేసుకున్నాయని పేర్కొన్నారు. అత్యధికంగా ఎస్సార్పీ ఓసీపీ 122 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిందన్నారు. వర్షాల వల్ల 11 రోజులు ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగిం దన్నారు. ఈ నెల 2 నుంచి శ్రీరాంపూర్‌లో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను సింగరేణిలో ఘనంగా నిర్వహిస్తున్నామ న్నారు. ఇందులో భాగంగా నస్పూర్ కాలనీలోని మనోరంజన్ సముదాయంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి అక్కడి నుంచి కార్మికవాడల మీదుగా జీఎం కార్యా లయం వరకు బైక్, సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూల మాల వేసి జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తామన్నారు. సాయంత్రం ప్రగతి మైదానంలో వేడుకలు ఉంటాయన్నారు. వేడుకల్లో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఏజీఎం ఫీబత్సా, డీజీఎం(పర్సనల్) అరవింద రావు, సీనియర్ పీవో కాంతారావు పాల్గొన్నారు.




# బెల్లంపల్లి ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

**రెబ్బెన, మే 31 (ప్రభాత సమాచారం)**





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ఏరియాలో ఉత్పత్తి సాధన, విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేసినట్లు ఏరియా అధికార ప్రతినిధి రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ఉత్తమ అధికారిగా కైరిగూడ ఓసీపీ మేనేజర్ జరుపాల శంకర్ ఎంపిక కాగా ఏరియా స్థాయిలో ఉత్తమ ఉద్యోగిగా కైరిగూడ ఓసీపీలో ఈ ఆపరేటర్ జూపాక రాజేశ్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. కోలిండియాస్థాయిలో కైరిగూడ ఓసీపీలో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మల్లేష్ (క్యారం), ఎం.విజయశాంతి (అథ్లెటిక్స్), ఏరియా స్థాయిలో చదువులో ప్రతిభ చూపిన సింగరేణి పాఠశాల విద్యార్థులు దాసరి లోకేష్, తుపాకుల రుద్ర ధ్రువను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఉత్తమ అధికారి రాజేశ్, ఉత్తమ ఉద్యోగి స్థాయిలో ఎంపికైన అధికారిని కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో, ఏరియా స్థాయిలో ఎంపికైన ఉద్యోగులు, విద్యార్థులను, కోలిండియా స్థాయిలో రాణించిన క్రీడాకారులను గోలేటిలోని భీమన్న స్టేడియంలో నిర్వహించే వేడుకల్లో సన్మానించి జ్ఞాపికలు అందజేయనున్నారు.

# పోలీసులు తనిఖీ చేస్తున్నారని బంగారం చోరీ

**సోన్, మే 31 (ప్రభాత సమాచారం)**



మహిళ దృష్టి మళ్లించి రెండు తులాల బంగారాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మం డల కేంద్రానికి చెందిన గంధం భూమన్న భార్య గంగామణి తమ అవసర నిమిత్తం శనివారం బైక్‌కు నిర్మల్‌కు వెళ్లి తిరిగివస్తున్నారు. గంజాల్ టోల్ ప్లాజా సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి వారి బైక్‌ను ఆపాడు. పోలీసునని హిందీలో చెప్పాడు. ముందు పోలీసులు బంగారం తనిఖీ చేస్తున్నారని చెప్పి కవరులో భద్రంగా దాచుకోవాలని సూచించాడు. మహిళ మెడలో బంగారం తీసి కవర్‌లో దాచారు. దొంగ తాను దాచిన కవర్లు వాళ్లకు చూపించి ఇలా దాచుకోవాలని చెబుతూ వారి కవర్ తీసుకుని పారిపోయాడు. దీంతో బాధితులు లబోదిబోమన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోన్ ఎస్సై గోపి ఘటనస్థలానికి చేరుకుని సీసీ పుటేజీలు పరిశీలించారు.

# ప్రజల రక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్

**బెల్లంపల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు మెరుగైన రక్షణ కల్పించడం కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దిన్ అన్నారు. మండలంలోని చంద్రవెల్లిలో తాళ్లగురిజాల ఎస్సై సీ.హెచ్ రమేశ్ ఆధ్వర్యంలో శనివారం కమ్యూనిటీ కాంటాక్ట్ చేపట్టారు. డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సరైన వాహన ధృవీకరణ పత్రాలు లేని 21ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. సైబర్ నేరాలు, లైంగిక వేధింపులు, ఆత్మహత్యలు, షీ టీమ్ విధులు, డయల్ 100, రోడ్డు భద్రత నియమాలపై మాట్లాడుతున్న బెల్లంపల్లిరూరల్ సీఐ అఫ్జలొద్దిన్ అవగాహన కల్పించారు. మావోయిస్టు పార్టీలో ఉన్న పుష్ప తల్లిని కలిసి ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎస్సైలు వలీ, తిరుపతి పాల్గొన్నారు.




# సంక్షేమ పథకాల ఫలాలు అందరికీ అందాలి

- సాగు భూముల జోలికి వెళ్లొద్దు..
- అటవీ అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు
- నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే పీడీ యాక్టు
- విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందాలి
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి
- ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్షలో మంత్రి దిశానిర్దేశం



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

సాగులో ఉన్న భూముల జోలికి అటవీశాఖ అధికారులు వెళ్లవద్దని రాష్ట్ర రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. మంచిర్యాల కలెక్టరేట్ సమా వేశ మందిరంలో శనివారం ధాన్యం కొనుగోళ్లు, ఇందిర మ్మ ఇళ్లు, భూ భారతి, వానాకాలం సాగు సన్నద్ధతపై ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్ష సమావేశం శనివారం ఏ ర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మం త్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ పోడు వ్యవసాయం చే స్తూ ఎప్పటి నుంచో సాగులో ఉన్న వారిని అటవీ అ ధికారులు అత్యవసరంగా ఎలా అడ్డుకుంటారన్నారు. అవసరమైతే పంట చేతికి వచ్చి న తరువాత గ్రామాల్లో సమీక్షలు ఏర్పాటు చేసి, భూ ములను నిర్ధారించాలని సూచించారు. యాసంగి ధాన్యం సేకరణ చివరి దశకు చేరుకుందని, తడిసిన ధాన్యాన్ని ని బంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. అభివృద్ధి విష యంలో వివిధ పత్రికలు రాసే కథనాల్లో వాస్తవాలు ఉంటే సంబంధిత అధికారులు తప్పులను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో రిజైండర్లు ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

**నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే కఠిన చర్యలు...**

వానాకాలం సీజన్ ఈ సంవత్సరం ముందస్తుగా ప్రారంభ మైందని, రైతులకు ఎరువులు, విత్తనాల విషయంలో ఇబ్బం దులు కలగకుండా వ్యవసాయశాఖ అధి కారులు అవసర మైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదే శించారు. అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయి స్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే నకిలీ, నిషేధిత వి త్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై పీడీ యాక్టు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ విషయమై కం పెనీల నిర్వాహకులు, డీలర్లతో సమావేశాలు నిర్వహిం చి, నకిలీ విత్తనాలు సరఫరా చేయకుండా కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలన్నారు.

**వరద ప్రభావిత ప్రజలను అప్రమత్తం చేయాలి....**

వర్షాకాలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్య నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసు కోవాలని మంత్రి ఆదేశించారు. నీటిపా రుదల, వైద్య ఆరో గ్య, వ్యవసాయశాఖలు, సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టిన కా ర్యక్రమాలపై కార్యచరణ రూపొందించుకోవాలన్నారు. జూన్ 12న విద్యా సంవ త్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలలు, వసతిగృ హాలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలపై దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లకు రూ. 2 లక్షల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, వేసవి సెలవులు ఇస్తామన్నారు.

**భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి...**

భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో ఉమ్మడి ఆదిలాబాద్‌లోని ఒక్కో జిల్లాకు ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేస్తామన్నారు. సమస్యలను 2 నుంచి పరిష్కరిస్తామన్నారు.

**పేదలకే ఇందిరమ్మ ఇళ్లు....**

నియోజకవర్గానికి 3,500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు కేటాయిం చామని తెలిపారు. అత్యంత పేదవారికి జాబితా లో చోటు కల్పిస్తామన్నారు. సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో పీవీటీజీలు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇళు ్ల ప్రత్యేకంగా కేటాయించామని తెలిపారు. ఈ నెల2న అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గుపోసి, నిర్మాణం ప్రారంభించాలన్నారు.

**ఎరువులు అందుబాటులో ఉంచాలి...**
**మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్సార్**

వానాకాలం సీజన్ ప్రారంభమైనా రైతులకు సరిప డా ఎరువులు, విత్తనాలు పూర్తిస్థాయిలో అందుబాటు లో లేవని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అన్నారు. జిల్లాలో ప్రస్తుతానికి కేవలం 5శాతం మాత్రమే ఎరువులు అందు బాటులో ఉన్నాయని, ఈ విషయంలో వ్యవసాయశాఖ విఫలమైందని అన్నారు. సకాలంలో ఎరువులు అందకపోతే రైతులు రోడ్డెక్కుతారని అన్నారు.

**మున్సిపాలిటీలకు రూ. 50 కోట్లు కేటాయించాలి...**
**బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్**

బెల్లంపల్లి నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో మరుగు దొడ్ల నిర్మాణం కోసం రూ.50 కోట్లు కేటాయించాలని మం త్రిని ఎమ్మెల్యే గడ్డం వినోద్ కోరారు. నియో జకవర్గంలోని



వేమనపల్లి, కన్నెపల్లి మండలాల్లో 40 ఏళ్లుగా పోడు వ్యవ సాయం చేస్తున్న రైతులను అటవీ అధికారులు అడ్డుకో వడం సమంజసం కాదన్నారు.

అనంతరం కిశోర బాలికలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన మంత్రి కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కిశోర బాలికలకు ఇందిరమ్మ అమృతం పథకం కింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారుచేసిన చిక్కీలు పం పిణీ చేశారు. ఇటీవలే ప్రధాన మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షాను జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో మంచి ర్యాల, బెల్లంపల్లి, ముథోల్ ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, శాసన మండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫా బాద్, అదిలాబాద్, ని ర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజార్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, గిరిజన సమగ్ర సంస్థ చైర్మన్ కొట్నాక తిరుపతి, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్‌తో పాటు అటవీ, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, పౌరసరఫ రాలు, వ్యవసాయ శాఖల అధికారులు, పాల్గొన్నారు.



















## సౌత్ ఇండియా No.1 రిచెస్ట్ హీరో

టాలీవుడ్ స్టార్ హీరో కింగ్ నాగార్జున దేశంలోనే అత్యంత సంపన్న నటుల్లో ఒకరిగా నిలిచారు. అమితాబ్ బచ్చన్, సల్మాన్ ఖాన్, హృతిక్ రోషన్ లాంటి బాలీవుడ్ స్టార్‌లను బీట్ చేసి ముందు స్థానానికి వెళ్లిపోయారు. మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం.. నాగార్జున ఆస్తులు దాదాపు ₹3572 కోట్లు ($410 మిలియన్) అని అంచనా వేయబడ్డాయి. అమితాబ్ బచ్చన్ రూ.3,200 కోట్లు, సల్మాన్ ఖాన్ రూ.2,900 కోట్లు, హృతిక్ రోషన్ 3,100 కోట్లు, ఆమిర్ ఖాన్ రూ.1,900 కోట్లు ఇలా బాలీవుడ్ స్టార్లను సైతం అధిగమించి టాప్ లో నిలిచారు కింగ్. నాగార్జున సినిమాలతో పాటు బిజినెస్, రియల్ ఎస్టేట్, స్టూడియోలు, స్పోర్ట్స్ ఫ్రాంచైజీలు ఇలా విభిన్న రంగాల్లో పెట్టుబడులు పెట్టారు. ఇలా వ్యాపారాలు, ప్రాపర్టీ ద్వారా సంపద పెంచుకున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, N3 Realty Enterprises (రియల్ ఎస్టేట్ కంపెనీ), 3 స్పోర్ట్స్ ఫ్రాంచైజీలు, ప్రైవేట్ జెట్, డజన్ కి పైగా లగ్జరీ కార్లు ఉన్నట్లు సమాచారం. అంతేకాదు కేవలం ఆయన రియల్ ఎస్టేట్ ఆస్తుల విలువే రూ.900 కోట్లుగా దైనిక్ భాస్కర్ నివేదిక చెబుతోంది.



## నా ఇష్టంతోనే చేశాను..

'థగ్ లైఫ్' ట్రైలర్ కమల్ హాసన్, నటి అభిరామి లిప్ లాక్ సీన్ పై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అభిరామి దీనిపై స్పందించారు. అభిరామి మాట్లాడుతూ.. ''చిత్రనిర్మాతల నిర్ణయాలను నేను ఎల్లప్పుడూ గౌరవిస్తాను. ఆ సన్నివేశాన్ని నేను ఇష్టపూర్వకంగానే చేశాను. ఆ చిన్న క్లిప్ కారణంగా చాలా అపార్థాలు చోటుచేసుకున్నాయి.. కానీ పూర్తి సినిమా చూసిన తర్వాత ప్రజల అభిప్రాయాలు మారుతాయని నేను గట్టిగా నమ్ముతున్నాను. సినిమా విడుదల తర్వాత దీని గురించి చర్చ కొనసాగదని అనుకుంటున్నాను. నిజానికి ఈ అంశంపై అంతగా ఆలోచించాల్సిన అవసరం లేదు. తీర్పులు ఇచ్చే ముందు అందరూ సినిమా చూడాలని నేను కోరుతున్నాను" అంటూ ట్రోలర్లకు కౌంటర్ ఇచ్చింది అభిరామి.



## స్పీడు తగ్గించిన శృతి!

శ్రుతిహాసన్ వెండి తెరపై కనిపించి ఏడాదిన్నర పూర్తయింది. సలార్ సీజ్ ఫైర్ తర్వాత ఒక్క చిత్రం కూడా రిలీజ్ అవలేదు. సలార్ కథలో శ్రుతి హాసన్ పాత్ర కీలకమైందే? అయినా అమ్మడు కొన్ని సన్నివేశాలకే పరిమితమైంది. ఆరంభం.. ముగింపులో మాత్రమే హైలైట్ అయింది. మిగతా కథ అంతా ప్రభాస్- పృథ్వీరాజ్ సుకుమారన్...ఇతర పాత్రల చుట్టూనే తిరుగుతుంది. దీంతో శ్రుతి హాసన్ పాత్రకు ప్రాధాన్యత ఎక్కడ? అన్న అంశం అమ్మడికి ప్రతికూలంగా మారింది. త ఏడాది ఒక్క సినిమా కూడా రిలీజ్ లో లేకుండా పోయింది. ఈ ఏడాది కూడా అమ్మడి కెరీర్ చప్పగానే సాగేలా ఉంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తోన్న కూలీ చిత్రంలో శ్రుతి హాసన్ నటిస్తుంది. కానీ అందులో శ్రుతి పాత్ర ఏ మేర ఉంటుంది? అన్నది సందేహమే. అలాగే మిస్కిన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ట్రైన్ లోనూ నటిస్తుంది. విజయ్ సేతుపతి మెయిన్ లీడ్ పోషిస్తున్న చిత్రమిది. శ్రుతి హాసన్ హీరోయిన్ కాదు. ఓ పాత్రధారి మాత్రమే. ఈ సినిమా కూడా ఇదే ఏడాది రిలీజ్ అవుతుంది. ఈ రెండు సినిమాల్లో కూడా శ్రుతి హాసన్ పేరుకే తప్ప ఆమె పాత్ర బలంగా ఉంటుందా? అన్నది సందేహమే. అదే జరిగితే శ్రుతి కెరీర్ లో ఈ రెండేళ్లు పెద్దగా సాధించింది ఏం లేనట్లే. విజయ్ హీరోగా నటిస్తోన్న జననాయగన్‌లో నటిస్తుంది. ఇందులో హీరోయిన్ పాత్ర పూజాహెగ్డే పోషిస్తుండగా ఓ కీలక రోల్ శ్రుతి హాసన్ పోషిస్తుంది. ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. సలార్ 2 చేతిలో ఉన్నా? అదెప్పుడు మొదలు పెడతారు? ఎప్పుడు పూర్తవుతుంది? అన్నది తెలియదు. ఇంకా కొత్త కమిట్ మెంట్లు ఏవైనా ఉన్నాయా? అంటే కనుచూపు మేరలో ఎక్కడా కనిపించలేదు. ఇతర భాషల్లో కూడా శ్రుతి హాసన్ ఎలాంటి సినిమాలకు అగ్రిమెంట్ చేసుకోలేదు. దీంతో శ్రుతి కెరీర్ పరంగా వీక్ గానే కనిపిస్తుంది



## అబ్బా ! సారా స్టన్నింగ్ లుక్స్

బాలీవుడ్ నటి సారా అలీఖాన్ లేటెస్ట్ ఫొటోలను షేర్ చేసింది. స్టైలిష్ మినీ ఫ్రాక్ లో సారా లుక్స్ ఫిదా చేస్తున్నాయి. ఈ పిక్స్‌పై మీరు ఓ లుక్కేయండి. సారా తన స్టైల్, డ్రెస్ సెన్స్‌తో యూత్‌లో క్రేజ్ దక్కించుకుంది. తరచూ సోషల్ మీడియాలో గ్లామరస్ ఫొటోలతో ఆకట్టుకుంటుంది బ్యూటీ. తాజాగా . స్టైలిష్ మినీ ఫ్రాక్ లో సారా లుక్స్ ఫిదా చేస్తున్నాయ్. ఈ ఫొటోలు చూసిన వారంతా హార్ట్ సింబల్స్ తో రిప్లైలు పెడుతున్నారు. సారా సైఫ్ అలీ ఖాన్ కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తన టాలెంట్ తో "సింబా", "కూలీ నం.1" వంటి హిట్ చిత్రాల్లో నటించింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీకి 45 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నారు. సారా తన ఉన్నత విద్యలను కొలంబియా యూనివర్శిటీలో పూర్తిచేసింది. ఆ తర్వాత మూవీస్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ముద్దుగుమ్మ ఫిట్‌నెస్‌కి చాలా ప్రాముఖ్యత ఇస్తుంది. జిమ్ వర్కౌట్స్, యోగాలు చేస్తూ కనిపిస్తుంది.















- మిస్ వరల్డ్-2025 ఎంపికైన థాయిలాండ్ ముద్దుగుమ్మ
- హైటెక్స్‌లో అట్టహాసంగా జరిగిన ఫినాలే
- 1వ రన్నరప్: మిస్ ఇథియోపియా హస్సెట్ డెరెజె అడ్మాస్సు
- 2వ రన్నరప్: మిస్ పోలెండ్ మజా క్లాజ్డా
- 3వ రన్నరప్: మిస్ మార్టినిక్ ఆరేలీ జోచిమ్
- నటుడు సోనూసూద్‌కు మిస్‌వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డు
- టాప్-8లోనే ఆగిన మిస్ ఇండియా నందిని గుప్తా
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి

# ప్రపంచ సుందరి సుచాత

**హైదరాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**
మిస్‌వరల్డ్-20255 టైటిల్‌ను థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ గెలుచుకున్నారు. విజేత రూ. 8.5కోట్ల ప్రైజ్‌మనీ,1,770 వజ్రాలు పొదిగిన కిరీటం, ఏడాది పాటు ఉచితంగా ప్రపంచ యాత్ర సౌకర్యం పొందనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ సమక్షంలో మిస్‌వరల్డ్-2024 క్రిస్టినా పిజ్కో వా ఆమెకు కిరీటధారణ చేశారు. అలాగే మొదటి రన్నరప్‌గా 'మిస్ ఇథియోపియా' హస్సెట్ డెరెజె అడ్మాస్సు, 2వ రన్నరప్‌గా 'మిస్ పోలెండ్' మజా క్లాజ్డా, 3వ రన్న రప్‌గా 'మిస్ మార్టినిక్' ఆరేలీ జోచిమ్ నిలిచారు. మిస్‌వరల్డ్ పోటీలకు న్యాయనిర్ణేత ప్యానెల్‌లో కీలకంగా వ్యవహరించిన నటు డు సోనూసూద్‌కు నిర్వాహకులు 'మిస్‌వరల్డ్ హుమానిటేరియన్ అవార్డు' అందజేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో శనివారం రాత్రి అట్టహాసంగా 'మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే' జరిగింది. అలాగే 'బ్యూటీ విత్ పర్పస్' గ్లోబల్ అంబాసిడర్‌గా వ్యవహరించిన సుధారెడ్డి కూడా న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. జ్యూరీ సభ్యులుగా నటుడు దగ్గుబాటి రానా, నటి, మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ వ్యవహరించారు. ఈవెంట్‌లో నటులు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ నృత్యప్రదర్శన ఆహుతులను ఆకట్టుకున్నది. కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబసమేతంగా హాజరయ్యారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌రావు, నటులు చిరంజీవి, విజయ్ దేవరకొండ, మాజీ మిస్‌వరల్డ్ మానిషి చిల్లర్, రాజకీయ పార్టీ నేతలు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

**టాప్-8 నుంచి మిస్ ఇండియా నందినిగుప్తా ఔట్..**
మిస్ వరల్డ్-2025 ఫినాలేలో టాప్-8 నుంచి మిస్‌ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. అంతకుముందు ఆమె ఫాస్ట్ ట్రాక్ విన్నర్‌గా ఆసియా నుంచి ఎంపికయ్యారు. టాప్-5లోనూ ఆసియా నుంచి ఎంపికయ్యారు. టాప్-8లో థాయిలాండ్, మార్టినిక్, ఉక్రెయిన్, పోలెండ్, ఇథియోపియా, నమీబియా, ఫిలిప్పున్స్, బ్రెజిల్ దేశాలకు చెందిన సుందరీమణులు నిలిచారు. 'నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు?' అనే ప్రశ్నకు 45 సెకన్లలో ఉత్తమ సమాధానం చెప్పిన అందగత్తెలకు జడ్జీలు మార్కులు వేశారు. ఆసియా అండ్ ఓషియానా కాంటిఎనెంట్ నుంచి ఫిలిప్పున్స్, థాయిలాండ్ కంటెస్టెంట్లు టాప్-8కి అర్హత సాధించారు. జడ్జీల ప్రశ్నలకు మెరుగైన సమాధానాలు చెప్పిన టాప్-4 అందాల భామలు గ్రాండ్ ఫినాలేకు ఎంపికయ్యారు. అమెరికా నుంచి మార్టినిక్, ఆసియా నుంచి థాయిలాండ్, యూరప్ నుంచి పోలెండ్, ఆఫ్రికా నుంచి ఇథియోపియా దేశాలకు చెందిన సుందరీమణులు ఫైనల్స్‌కు చేరుకున్నారు. ఫైనల్స్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మిస్ థాయిలాండ్ సుచాత చివరకు టైటిల్‌ను దక్కించుకున్నారు.

**అందాల భామల పర్యటన సాగిందిలా..**

◆ గతనెల 10న హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా అందాల పోటీల ప్రారంభమయ్యాయి. ఇదే నెల 13న సుందరీమణులు చార్మినార్, లాడ్‌బజార్‌ను సందర్శించారు. 14న వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, వరంగల్ కోట, రామప్ప దేవాలయం, 15న యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, పోచంపలి గ్రామాన్ని సందర్శించారు.

◆ 16న గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (ఏఐజీ) ఆసుపత్రిని, పాలమూరులోని పిల్లలమర్రిని సందర్శించారు. 17న రామోజీ ఫిల్మ్ సిటీ, 18న తెలంగాణ సచివాలయం, 20న టీహబ్, 21న శిల్పారామాన్ని సందర్శించారు. 22న మిస్ వరల్ టాలెంట్ ఫినాలేలో పాల్గొన్నారు.

◆ అనేక పర్యటనల తర్వాత శనివారం (31న) హైటెక్స్‌లో ఫినాలే జరిగింది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మిస్‌వరల్డ్ విజేత సుచాత హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎంరేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, తేనేటి విందులో పాల్గొంటారు. ఈ కార్యక్రమంతో మిస్‌వరల్డ్ పోటీలు పూర్తవుతాయి.

**పర్యాటక రంగ అభివృద్ధే ధ్యేయంగా పోటీలు**
**మంత్రి జూపల్లి కృష్ణారావు**

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధే ధ్యేయంగా మిస్‌వరల్డ్ పోటీలు నిర్వహించామని ఆ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా మిస్‌వరల్డ్ పోటీలు నిర్వహించామన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, నిర్వాహకుల సహకారంతో రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చెప్పగలిగామన్నారు. ప్రభుత్వం ముమ్ముందు ఇదే అంకిత భావంతో పని చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవ, దిశా నిర్దేశం తోనే ఈవెంట్‌ను విజయవంతంగా పూర్తి చేశామన్నారు.



## ఎవరీ సుచాత..

సుచాత స్వస్థలం థాయిలాండ్‌లోని ఫుకెట్ 16 ఏళ్ల ప్రాయంలో ఆమె క్యాన్సర్ బారిన పడ్డారు. ముందస్తుగా గుర్తించి ఆమె క్యాన్సర్ బారి నుంచిబయటపడ్డారు. అప్పటినుంచి థాయిలాండ్‌లో ఆమె రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలకు ప్రాతినిథ్యం వహించడం మొదలుపెట్టారు. 2024లో మెక్సికో నగరంలో జరిగిన విశ్వసుందరి పోటీల్లో సుచాత మూడో రన్నరప్‌గా నిలిచారు. ఆ తర్వాత హైదరాబాద్ మిస్‌వరల్డ్ పోటీలకు విచ్చేశారు. సుచాత ఓపల్ 'ఫర్ హర్..' అనే నినాదంతో పోటీలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ అందాల పోటీలకు 108 దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొన్నారు.












## పదవీ విరమణ పొందిన
# ఎస్ఐలకు సన్మానం

**ఆదిలాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**

పదవీ విరమణ అనంతరం కుటుంబ స భ్యులతో కలిసి సంతోషంగా ఉండాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. శనివారం ఏఆర్ ఎసలు జే. గౌరయ్య, పీ.భీంరావ్‌లు పదవీ విరమణ పొందారు. వీరిని ఆదిలాబాద్ డీపీవో కార్యాలయంలో కుటుం బ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. దాదాపు 42 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిసి కొండరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వెంకటి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగమధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

# బైక్ దొంగల ముఠా అరెస్టు




**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న బైక్‌లను చోరీ చేస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను శనివారం అరెస్టు చేసినట్టు రూలర్ సీఐ కృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించారు. పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీకి చెందిన మోసిన్ ఖాన్ హాఇస్ చావుస్ అని ముగ్గురు దొంగలు ముఠాగా ఏర్పడి వివిధ ప్రాంతాల్లో పార్కింగ్‌లో ఉన్న బైక్‌లను దొంగలించి విక్రయించేవారున్నారు. శుక్రవారం రాత్రి పోలీసులు తనకు నిర్వహిస్తున్నారు బైక్ పై వస్తున్న వీరు పోలీసులను గమనించి పారిపోతుండగా పట్టుకుని విచారించగా నాలుగు బైకులను చోరీ చేసినట్టు గుర్తించారు. వీరిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ పంపడం జరిగిందని బైకులను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీకాంత్ లింబాద్రి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వికసించిన మే పుష్పం

**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**

ప్రతి ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పం నిర్మల్ పట్టణ కేంద్రంలో వికసించింది. ఏడాదిలో ఒక్కసారే వికసించే ప్రకృతి ప్రియులను ఆకట్టుకుంటుంది. మే మాసం రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ఆసక్తిగా ఎదురు చూస్తారు. నిర్మల్ పట్టణ కేంద్రంలోని భాగ్యనగర్‌లో డాక్టర్ ఉమేష్ గుప్తా -సుజాత దంపతుల నివాసంలోని పెరటిలో ఈ పుష్పం పూసింది. ఈ అరుదైన పువ్వులు చూడటానికి ప్రజలు వారి ఇంటికి వస్తున్నారు. వాటిని ఫొటో తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు.



# బావిలోపడిన ఎలుగుబంటి

**3 గంటలు శ్రమించి బయటకు తీసిన అధికారులు**
**బావి నుండి బయటకి తీయగానే అడవిలోకి పరుగులు పెట్టిన ఎలుగు బంటి**



**బోథ్, మే 31 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సాకేర గ్రామ సమీపం లోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఉన్న బావిలో ఉదయం అడవి నుండి దారితప్పి ఎలుగుబంటి బావిలో పడిపోయింది. ఈ విషయం గమనించిన స్థానికులు అటవీ శాఖ అధికారులకు, పోలీసులకు, ఫైర్ ఇంజన్ సిబ్బందికి సమాచారం అందించారు. స్థానికులు అధికారులు వచ్చేలోపు తాళ్లతో మంచం కట్టి బావిలోకి దించారు. మంచంలోకి ఎక్కిన ఎలుగుబంటి మధ్యలోకి రాగానే అక్కడ గుమికూడిన వారి కేకలు విని తిరిగిబావిలోకి దూకింది. బోథ్ ఎస్సై ప్రవీణ్ స్థానికులని బావికి దూరంగా పంపించడంతో పాటు అగ్నిమాపక సిబ్బంది తీసు కువచ్చిన నిచ్చెనను బావిలోకి వేసి ఎలుగుబంటినిపైకి తీసే ప్రయత్నం చేశారు. ఎలుగుబంటి ఫైర్ సిబ్బంది వేసిన నిచ్చెన ఎక్కి జెసిబి బకెట్లోకి రావడంతో వెంటనే జేసీబీ సహాయంతో బావి నుండి బయటకి వచ్చిన ఎలుగు బంటి అడవిలోకి పారిపోయింది. మూడు



గంటల పాటు అటవీశాఖ, పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు, గ్రామస్తులు ఏలుగుబంటికి గాయాలు లేకుండా బయటకు వెళ్లడంతో అధికారులు ఊపిరి పిలుచుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో బోల్తా.. బాలుడు మృతి

**ఇంద్రవెల్లి, మే 31 (ప్రభాత సమాచారం)**



రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని అనంతపూర్ గ్రామ సమీపంలో శనివారం జరిగింది. ఎస్సై సాయన్న, 108 అంబులెన్స్ పైలెట్ ఆత్రం అశోక్ తెలిపిన వివరాల ప్రకారం. ఇచ్చోడ మండలంలోని గుండాల గ్రామానికి చెందిన హర్షద్ సల్మా దంపతుల 13 ఏళ్ల కుమారుడు సుహన్ సిరికొండ మండలంలోని బంధువుల వద్ద ఉంటూ ఉర్దూ మీడియం స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. మామ ఆలాం ప్రతి రోజు ట్రాలీ ఆటోతో గ్రామీణ ప్రాంతంలోని కిరాణ దుకాణాలకు సరుకులు సరఫరా చేస్తు జీవనం సాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే మామ ఆలాం ట్రాలీ ఆటోతో గ్రామాలకు తీసుకెళ్లడంతో మామకు తోడుగా బాలుడు సుహన్ వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఇంద్రవెల్లి మండలంలోని అనంతపూర్ గ్రామ సమీపంలో ప్రమాదవశాత్తు ట్రాలీ ఆటో బోల్తా పడడంతో బాలుడు సుహన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 అంబులెన్స్‌లో ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

**మంచిర్యాల, మే 31 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లాలో నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముఠాను భీమిని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే భీమిని ఎస్సై విజయ్ కుమార్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలో భాగంగా శనివారం బిట్టురుపల్లి గ్రామం వద్ద వాహనాల తనిఖీ చేపడుతుండగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ఆటోను ఆపి తనిఖీ చేయగా డ్రైవర్ కూర్చునే సీటు కింద నిషేధిత నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆటో డ్రైవర్ ను విచారించగా పూస సుబ్బారావు ప్రభుత్వ టీచర్ వ్యక్తి ఇంటి నుండి రేబ్బేన మండలం నంబాల, భీమినీ మండలం వడాల, వెంకటాపూర్ గ్రామాలకు సరఫరా చేయడానికి తీసుకు వెళ్లాలని చెప్పడంతో ఆటోలో తరలిస్తున్న నిషేధిత నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నట్లు భీమిని ఎస్.ఐ విజయ్ కుమార్ తెలిపారు. రూ.50 వేల విలువగల నకిలీ పత్తి విత్తనాలను పట్టుకొని సమాచారాన్ని తాండూర్ సీఐ కుమార స్వామికి తెలియజేయడంతో మీడియా సమావేశం ఏర్పాటు చేసినట్లు వివరాలు వెల్లడించారు. ఆటోతో పాటు నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని పై కేసు నమోదు చేసినట్లు వివరాలు వెల్లడించారు.

# యువ వ్యాపారి మృతి.. నిర్మల్ జిల్లాలో విషాదం

**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**



నిర్మల్‌కు చెందిన యువ వ్యాపారి బొద్దుకూరి నవీన్ కుమార్ ఏజేకే టైర్స్ నవీన్ (41) బ్రెయిన్ స్ట్రోక్‌తో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. తెల్లవారుజామునే ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో బాత్ రూంలో పడిపోయారు. నిద్ర లేవడం ఆలస్యం అయిందనుకున్న కుటుంబ సభ్యులు నవీన్ పడుకున్న బెడ్ రూమ్ తలుపులు కొట్టారు. ఎంతకూ సమాధానం లేకపోవడంతో తలుపులు బద్దలు కొట్టారు. అప్పటికే అపస్మారక స్థితిలో పడి ఉన్న నవీన్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత నవీన్ మృతి విషయాన్ని వైద్యులు తెలిపారు. టైర్ల వ్యాపారంలో పేరుపొందిన నవీన్ అందరితో సన్నిహితంగా మెలిగేవారు. నవీన్ చిన్న వయసులోనే మృతి చెందడం నిర్మల్ జిల్లా కేంద్రంలో విషాదాన్ని నింపింది.

# ధూమపాన నిషేద దినోత్సవం

**నిర్మల్, మే 31 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధూమపాన నిషేధ దినోత్సవం శనివారం జరుపుకున్నారు. సంఘ ఆధ్వర్యంలో నిర్మల్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ ట్యాంక్బండ్ వద్ద ధూమపాన నిషేధానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దలు కావాలని కోరుతూ వైద్యులు ప్రతిజ్ఞ నిర్వహించారు. డాక్టర్ వెంకటరమణ ధూమపానం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యులు నవిత సతీష్,ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీనివాస్ వంశీ పాల్గొన్నారు.




# రైతులను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్యే ఏలేటి





**సారంగాపూర్, మే 31 (ప్రభాత సమాచారం)**

మండలంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. మండలంలోని తాంద్ర, వైకుంఠాపూర్, కంకెట గ్రామాల్లోని వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను అదేశించారు. రైస్ మిల్లులో మ్యాచర్, తప్ప పేరుతో అధిక దోపిడీకి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అన్నం పెట్టే రైతన్నలకు మన్ను కొట్టకుండా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, పాల్గొన్నారు.

**కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే...**

**సోన్ :** సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం పరిశీలించారు. వర్షాలతో తడిసిన ధాన్యంను సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కల్లాల్లో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మార గంగారెడ్డి, హరీష్ రెడ్డి, నర్సయ్య, సవీన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గిరిజన
# విద్యకు సర్కారు పెద్దపీట

- విద్యతోనే ఆదివాసీల జీవితాలు మారుతాయి
- ఒడిశాలో జరిగిన విద్యా సదస్సులో ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్






**ఉట్నూర్, మే 31 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీల జీవితాల్లో మార్పు రావాలంటే అది కేవలం నాణ్యమైన విద్యతోనే సాధ్యమవుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శనివారం ఒడిశా రాష్ట్రంలోని కియేంఝర్ పట్టణ కేంద్రంలో గోండు సంస్కృతిక సమాజ్ ఆధ్వర్యంలో విద్య దాని ప్రాముఖ్యత అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న విద్యా సదుపాయాలను వివరించారు. రాష్ట్రంలో విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి సబ్బండ వర్గాలకు గుణాత్మక విద్యను అందించేందుకు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను తరగతి గదులకు పరిమితం చేసే విధంగా అమలు చేస్తున్న విద్య విధానాన్ని ఆయన వివరించారు. ముఖ్యంగా ఆదివాసి ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ విద్యార్థిని, విద్యార్థులకు విద్య భోజన వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆశ్రమ పాఠశాలలో చదువుకొనే విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్య విషయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య పథకాలు ఆదివాసీ విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఆదివాసుల్లో అక్షరాస్యత శాతం మెరుగుపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ... నాణ్యమైన ప్రమాణాలతో కూడిన గుణాత్మకమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2014 నుండి నేటి వరకు రాష్ట్రంలో గిరిజనుల కోసం ఆశ్రమ, గురుకులాలు, టిడబ్ల్యూఎస్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు సైనిక్ స్కూళ్లను అందులో ఆధునాతన సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు. అదే విధంగా విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌లను ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ఆదివాసీ యువత ఉన్నత చదువులు చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించి సమాజ హితం కోసం పాటు పడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎస్.జె అనంత్, దయారాం సెక్రటరీ (ఏఎస్పిఆర్ఈ) ఇండియా, మాజీ ఐఏఎస్ డిజీ నీతి అయోగ్, డా.బి శేఖర్, గోండు సంస్కృతిక సమాజ్ ఒడిశా రాష్ట్ర అధ్యక్షుడు ఖాగేశ్వర్ నాయక్ మాజీ (ఐఎస్ఎఫ్),మాజీ ఐఎఎస్ సదానంద్, ఉపాధ్యక్షుడు పూర్ణచందర్,ప్రధాన కార్యదర్శి జోగేంద్ర నాయక్, సంయుక్త కార్యదర్శి అర్జున్ చరణ్ నాయక్, ప్రముఖులు, విద్యావేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ వేడుకల అతిథులు వీరే

**ఆదిలాబాద్, మే 31 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను జూన్ 2న అట్టహాసంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆయా జిల్లా కేంద్రాల్లో నిర్వహించే వేడుకల్లో పాల్గొనే ముఖ్య అతిథుల పేర్లు ఖరారు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న వేడుకలకు ఎస్సీ, ఎస్టీ, ఓబీ సీ, మైనార్టీ సంక్షేమ శాఖల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, కుమురంభీం ఆసిఫాబాద్‌లో రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మంచిర్యాలలో ప్రొటోకాల్, పబ్లిక్ రిలేషన్స్ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, నిర్మల్‌లో వేడుకలకు రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించే వేడుకల్లో ఉదయం 10గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



## అంతిమ సంస్కారాల పుణ్యభూమి మహాప్రస్థానం

**మంచిర్యాల, మే 31 (ప్రభాత సమాచారం)**
అంతిమ సంస్కారాలకు పుణ్యభూమి మహాప్రస్థానం (స్మశాన వాటిక) అని మంత్రి సీతక్క అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ ధోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, జీసీసీ. చైర్మన్ కొట్నాక తిరుపతిలతో కలిసి మహాప్రస్థానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో నిర్మించిన మహాప్రస్థానం రాష్ట్రంలోనే అత్యున్నతంగా ఉందని, ప్రజల కొరకు నిర్మించిన మహాప్రస్థానంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో గోదావరి నది తీరాన ఆఖరి మజిలీ అంతిమ గడియలకు అన్ని వసతులతో ఏర్పాటు చేసిన నిర్మాణం చూస్తూ సంభ్రమాచర్యమయ్యారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తో నిర్మాణాన్ని చూస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### యూరియా కోసం రైతు తిప్పలు
## బారులు తీరిన చెప్పులు



**ముథోల్, మే 31 (ప్రభాత సమాచారం)**
రాష్ట్ర ప్రభుత్వం ఎరువులను రైతులకు సకాలంలో అందించాలనే లక్ష్యంతో పంపిణీ చేస్తున్నప్పటికీ నిర్మల్ జిల్లా ముథోల్ మండలంలో ఎరువుల కొరత తీవ్రమైంది. శనివారం ముథోల్ ప్రాథమిక సహకార సంఘం పరిధిలోని అష్ట గ్రామంలో డీఏపీ ఎరువుల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సమాచారం తెలుసుకొని రైతులు పెద్ద సంఖ్య లో ఉదయం నుంచి సొసైటీ ఆఫీస్ వద్ద పంపిణీ సిబ్బంది కోసం ఎదురు చూశారు. సొసైటీ సిబ్బంది ఆలస్యంగా రావడంతో చెప్పులను వరుస క్రమంలో ఉంచారు. సొసైటీ సిబ్బంది రావడంతో పంపిణీ కొనసాగింది. ప్రైవేటు వ్యాపారులకు డిఏపిని సరఫరా చేస్తూ సొసైటీలకు సకాలంలో అందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. సొసైటీ గోదాంలో ఉన్నవి 400 బస్తాలు కాగా, రైతులు అవసరం ఎక్కువ, సహకార సంఘం సొసైటీ గోదాంలో బస్తాలు తక్కువ ఉండడంతో రైతులకు ఇబ్బందులు తప్పలేదు. దీంతో పలువురు రైతులు సబ్సిడీ ఎరువులు అందక రైతులు వెనుతిరిగి వెళ్లారు. ఈ విషయమై ముథోల్ సహకార సంఘం సొసైటీ సీఈఓ సాయి రెడ్డిని వివరణ కోరగా రెండు రోజుల్లో యూరియా సరఫరా చేస్తామన్నారు.